# ఆయనే, మా అల్లుడు

రచన:
పి. సత్యవతి

వైశాఖమాసం; మిట్ట మధ్యాహ్నం; సూర్య నారాయణమూర్తి ఆకాశ మధ్యన బాగా చాలామణీ సాగిస్తున్నాడు. భాగ్యవంతులు, వట్టివేళ్ళ తడికలూ, కూల్ డ్రింగ్స్ తో, సమ శీతలాన్ని కలగ చేసుకుంటున్నారు. అయితే రోడ్డు పక్కన ఉన్న సత్రంల్లో ఉండే జనం ఆ ఎండను కాతరు చేయనట్లుగానే ఉన్నారు. గర్భ దరిద్రంల్లో నిలవనీడలేక, కడుపునిండా తిండి లేక, అల్లాడుతున్న ముప్పయి ఆరుకోట్ల మంది భారతీయులు. చదువూ; విజ్ఞానం నాగరితక లేక, వాళ్లను కనుక్కునే, నాధుడు, లేక అల్లా ఉన్నారు. దనవంతులను పుట్టించిన, దేవుడే వీళ్లనూ సృష్టించాడు. అయితే వీళ్లకూ ప్రపంచానికి, సంబంధం తక్కువ, కుంటి, గుడ్డి మూగ, చెవుడు. అనేక అంగలైకల్యాలతో బతుకుతున్నారు. అల్లాగే బిడ్డాపాపలను కంటూ యుగయుగంగా, తర తరలగా బతుకున్నారు. వాళ్లూ మానవులే; మనుష్యులే.

కొత్తగా ఆ ముదాలోకి ఆ తెల్లవారే వచ్చిచేరాడు, రామయ్య. కాటికి జోళ్లు చాచి కళ్లు కూడా కనపడని వయస్సులో, తనూ తన పదిహేనేళ్ల మనమరాలూ ఇద్దరూ వచ్చారు. ఎక్కడికి వెళ్లాలనే, గమ్యస్థానం లేదు కాబట్టి, ఎక్కడుంటేం, ఏం? అని నడవలేక, అక్కడతో, ఆగిపోయారు.

తన నలభై ఏళ్ల కాడుకూ, మద్యనానికి, దాసుడై, బాగా బతికే, కాపరానికి, ఈ తిప్పలు తీసుకొచ్చాడు. ఆఖరికి ఇల్లూ, వున్న ఒక్క కుంటపొలం, కూడా తాకట్టు పెట్టాడని, తెలియని, పరిస్థితుల్లో అప్పులవాళ్లు వచ్చి జప్తు చెయ్యటం జరిగింది — కోడలు సుబ్బి వున్నట్టయితే ఇంత కర్మం కాలేదికాదు. అది తన రోజులు మంచివి చేసుకుని దాటి పోయింది. కోటయ్యా, ఆరు మాసాల ఖైదు ఏనాటికి తీరనూ! ఈ లోగా వాళ్ల గతేంకానూ!! డబ్బున్న మహారాయిల జోలికిపోదు, ఈ ప్రొహిబిషణ్. ఏదొచ్చినా దరిద్రుడికే అవస్థలు. రాత్రి వస్తూ కుండలో వున్న బియ్యం కాసిన, కాళ్ల వేళ్లాపడి కొంచెం మూటగట్టింది—మనమరాలు లక్ష్మి.

తనకి ఆకలి మండి పోతుంది. తాత కూడా సొమ్మసిల్లి నిద్రపోయి లేచాడు.

"తాతా ఆకలేస్తోందా?"

"అవును అమ్మా."

"తాతా, ఈ బియ్యం ఎవరికుండలోనైనా పోసుకుని వండుకుందాం మన పక్కన ఆసామి ఎవరో అడుగుతావా?"

అప్పుడే గంజికాచుకు తాగిపడుకున్న పోలడ్ని కుండ కాస్త యిమ్మని రామయ్య అడిగాడు.

పోలడు ఎక్కడ పుట్టాడో, తల్లీతండ్రీ ఎవరో కూడా వాడికి తెలియదు. పుట్టకతోనె ఒక కాలు కుంటి. వూళ్లో, అడుక్కుంటూ, దొరికిన్నాడు తిని, లేన్నాడు లేనట్టు అల్లాగే లుంటున్నాడు. నలభై ఏళ్లు ఉండొచ్చు. వాడు పుట్టు దరిద్రుడైనా, వాడి గుణ మాత్రం ఇతరులను మహా అపకారం చేస్తాయి. వాడితో అరగంట మాట్లాడలేరు. నిముషంల్లో పోట్లాడ కాడు. పయికి మాత్రం చాలా మంచి వాడుగా కనపడతాడు. అస్తమానం ఎవరినో ఒకరిని తిడుతూ ఉంటాడు. వాడు సత్రంల్లో ఉంటెనె చాలు. అక్కడ జనానికి తగని భయం "నాయనా—నీకుండ కాస్త ఇస్తావూ? ఇన్ని బియ్యం ఉన్నాయి ఉడకేసుకుంటాం" అన్నాడు.

ఏధ్యాసనున్నాడో, "తాతా, నాకుండలో గంజి కొంచెం ఉంది. తాగండి అవి రాత్రి వండుకుని అంతా తిందాం" అన్నాడు, లక్ష్మిని గ్రీకంటితో చూస్తూ.

తాతకు ఇంత అప్యాయంగా మాట్టాడేప్పటికి కడుపు నిండి పోయింది. అల్లాగే నాయినా, అంటూ "ఇదిగో లచ్చీ, ఆ బియ్య అల్లా ఉండనీ; అతగాడు చెప్పినట్లే విందాం" అన్నాడు మనమరాలితో. ఏమనుకున్నాడో పోలడు, ఆ గంజికుండ పక్కన మూకుట్లొ ఉల్లిపాయకారం తీసుకొచ్చి, "తాగండే" అన్నాడు. లక్ష్మికి, "తాగండే" అనడంల్లో అసహ్యత, ఏవగింపు కలిగాయి. తాత తనని 'ఒసే' అనడు. తన నాల్గో క్లాసు చదువుకున్న తెలివి తేటలతో; "కాలానికి

మొన్నటి నుంచీ వాడ్ని చూస్తే రోత వేస్తోంది. తనా వాళ తిట్టినప్పటి నుండి కోపం ఎక్కువైంది వెధవకి. ఈ రెండు రోజుల్నించి మండి పడుతున్నాడు. తాతకు తెలియదు, ఈ సంగతి. తనుమట్టుకెల్లా చెపుతుంది, అవాళ ఎక్కడ తిరిగినా గిద్దెడు గింజలు కాలేదు. ఇళ్లకు దూరంగా ఒక పూరి ఇల్లు కనపడితే అక్కడికి వెళ్లారు. తాతా, మనవరాలు.

అది ఒక బీద బ్రాహ్మణ కుటుంబం, ఆవిడ చిరిగిన చీరతో అప్పుడే మొగుడు వ్యాయవారం ఎత్తి తెచ్చిన బియ్యం చేటలో పోసుకుబాగు చేసుకుంటోంది. భర్త స్నానాకి వెళ్ళాడు.

"అమ్మా గుడ్డివాడు. దిక్కులేని అనాథలం తల్లీ! రక్షించు తల్లీ, ఆకలి!" అంటూ కేక వేసింది. ఇంటావిట తలెత్తిచూసి—రా అమ్మా! రా! రేపను రోజులు మనబోటి వాళ్లు బతకటానికి తావులేదు- అయిన తిరిప బియ్యం మెత్తితె ఇది వరకు బోలెడు బియ్యం వచ్చేవి ఇప్పుడు చెంబెడు కూడా కానేకావు. నా బోటి వాళ్లె మీరునూ—ఇవిగో అని దోసిలి నిండా తెచ్చి జోలెలో పోసింది' ఆ ముక్క దోసెడూ చాలు ఆ రోజును ఆ రెండు ప్రాణాలికి. చప్పుడు విని—"అన్నదాత సుఖీభవా కోమాల్లి తల్లివై తుల తూగు తల్లీ' అని దీవించును గుడ్డితాత.

"లేదు తండ్రి మేం బోటి వాళ్లమె. మేం తింటుండంగా ఇంటోళ్లు వస్తే నామనస్సు వూరుకోదు. ఇదె మనకిరేపు లభ్యం అవుతుంది,' అని ఆఇల్లాలు లోపలి కెళింది.

ఇదంతా దూరం నుంచి చూస్తూనే వున్న పోలడు. కుంటికాలుఎగి వేసుకుంటూ వచ్చి తన గుప్పెడూవసూలు చేసుకొని వెళ్లాడు.

* * *

"లక్ష్మి! నేను వచ్చేసరికి యిల్లంతా శుభ్రంగా, చేసి ఫ్యాషన్ గావుంచాలి, సుమా టీ కాచి ఏదయినా స్వీట్సు, తెప్పించి సిద్ధంగా ఉంచండి. సరె కాని రాముతో ఆ సిల్కు చీర యిస్త్రీ చేయించమను కొత్త ఫిలిములో బుక్ చేసుకోడానికి ఎవరో డైరక్టరు గారు వస్తారు.

"దీంట్లో హీరోయిన్ గా బుక్ అవుతున్నా. మొదటే కనుక ఏదో కొంచెంగా ముడుతుంది. తర్వాత వచ్చే ఫిలిం మనదే ప్రతిభ.

అంటుంది పూలవాజా

సరిగ్గా సర్దుతూ

"మరి నేనో", అంటుంది

ఓర చూపులతో లక్ష్మి

నాసంగతి ఒకటి తేలనీ నీ సంగతి ఎంతసేపూ నిమిషం.

ఓ —నాకేం...మీరుండగా మీ మీదే నాఆశ అంతా ?

"అ...ఆ : అగు నేను కాదు నాకు తెలుసు. జిత్తుమారీ నాకంటే, నాతమ్ముడు మీద ఆశ ఎక్కువ దొంగా!

"వూ... లేదండీ

"పరవాలేదు' సమయం చూసి చెపుదా మనుకుంటున్నా. మంచి రోజు చూసి రిజిష్టరు చేయిసా, మేరిజి"

"పోండి అమ్మా"...

ఇంతట్లో రామం కూరలు సంచి, ఇంకా ఏవో సామాన్లు రిక్షావాడితో సహా ఇంట్లోకి వస్తాడు. ఆ మాటలు విని చిరునవ్వుతో యింట్లోకి వెడతాడు.

మాలిని ఒక సినిమాతార. చిన్నప్పుడే ఒక భాగ్యవంతురాలైన వేశ్య పెంపకంల్లో పెరిగి మద్రాసు చేరింది. రైల్లో పాటలు, పాడుతూ, అంధుడైన—తన తాతని కూడా, వెంటబెట్టుకుని వస్తూన్న అందాల రాణిని లక్ష్మిని తనకూ సహాయంగా ఉంటుందని చేరదీసి ఆదరించింది. దిక్కులేని వాళ్లకు ఏదో దారితెన్ను చూపించే వ్యక్తుల్ని ఎప్పుడూ ఏదో విధంగా అందరికీ చూపిస్తూంటాడు. భగవంతుడు. తర్వాత కొంతకాలానికి రామయ్య గుండె జబ్బువల్ల జనరల్ ఆస్పత్రిలో మాలిని చేతుల్లోపెట్టి లక్ష్మిని పెట్టి ప్రాణాలు విడుస్తాడు. లక్ష్మిఅంటే మాలినికి ప్రాణం. లక్ష్మికీ అంతే.

రాముడుకూడా, ఒక బ్రాహ్మణ కుటుంబానికి చెందిన పిల్లాడు. తల్లేదో తండ్రి ఏదో తెలియని పరిస్థల్లో.

కట్టు బడాలి. రోజులు మంచివి కావప్పాశ," అని వూరుకుంది.

కాకను కాగమని తానూ తాగి పడుకుంది.

"అమ్మా! కళ్ళు లేని ముసలివాడు; కనికరించండి బాబా—ధర్మదాతలు"

* * *

"ఏయ్, పిల్లా! నీక్కూడూ చెప్పేది ఎన్నిసార్లు చెప్పాలి నావాడిక యిల్లకు నా వా డి క బజార్లకు రావద్దవి? బుద్ధిలేదూ" అన్నాడు.

"నాయనా...ముందు నువ్వేగా ఈదారి చూపించిన వాడివి. ఈ మేలు, నువ్వు చే శా వ ని, నేను వెయ్యి దేవుళ్లకు, మొక్కుతున్నా ఇంతలోనే ఏమి వచ్చింది. దర్మదాతలు, నీకు వేస్తారు. మాకూ వేస్తారు"

"ఆఁ! మీబోటి వాళ్లకు ఉపకారం చెయ్యటం మహాపాపం! గతి లేకపోతే, ఇంత గంజిపోసి దారి, చూపించినందు ఎందుకూ అంక పొగరు? అది సరే సరి...అడ పిల్లవి కదా, అణకువ...లేనే లేదు." అని లక్ష్మిని ఈడించాడు. "పోలాయి దాన్ని అనకు; నేను ఇంకా బతికేవున్నా, నువ్వూ, నేనూ, దాన్ని పోషించటం లేదు. భగవంతుడే మన కందరికీ దారి చూపిస్తున్నాడు. ఇవ్వాళ కన్నుమూస్తే రేపటికి రెండు. ఉపకారం చేసినందుకు మేం పల్లెత్తుమాట అన్నామా? వీధిలో యెందుకూ, అంటూ తాతా మనమరాలూ వెళ్లి పోయారు.

లక్ష్మికి మాత్రం పోలడ్ని చూస్తే అరికాలిమంట నెత్తికి ఎక్కుతూంది తన బతుకెంత? వాడిబతుకెంత వెధవ. అనామకుడు, తన్ని పెళ్లి చేసుకోమంటాడా!


# ది ఆంధ్రా ఇన్‌షూర్యాన్స్ కంపెని, లిమిటెడ్.

ప్రధానకార్యాలయం:—మచిలీపట్నం.

★

జీవిత, అగ్ని, మోటారు, మొదలగు అన్నిరకముల ప్రమాదములు, మరియు మెరైన్ ఇన్సూరెన్సు వ్యాపారము చేయబడును.

మదరాసు బ్రాంచి:

ఆంధ్రా ఇన్‌షూర్యాన్స్ బిల్డింగ్స్,

337, తంబుచెట్టివీధి, మదరాసు-1.

ఫోన్:—3616 & 55016.

ఇండియా అంతటనూ శాఖలు కలవు:—ఢిల్లి, బొంబాయి, కల్‌కత్తా, హైదరాబాదు, ఒరిస్సా, రాయలసీమ, వెస్ట్‌కోస్ట్, నాగ్‌పూర్, మైసూర్‌స్టేట్, బీహార్, అలహాబాద్; బెల్గామ్.

డి. సుబ్రమణ్యం,

ఎం. ఎ., ఎఫ్. ఐ. ఎ., ఎఫ్. ఎస్. ఎస్. (లండన్)

జనరల్ మేనేజర్.

ఈ వేశ్యపంచలో పెరిగాడు. కాలకర్మ వశంచేత ఒక వితంతువుకి పుడితె, ఆవిడ్ని చేరదీసి, కాపాడింది. కళావతి. బిడ్డను తను తీసుకుని ఆమెను తనవాళ్లూ సంఘం బహిష్కరిస్తే, తన ఖర్చులతో మద్రాసుపంపి నర్సుకోర్సుకి చదివిస్తుంది. కళావతి, వేశ్య అయినా సంఘానికి ఎంతో సేవచేసింది. దిక్కులేని వాళ్లను ఎంత మందినో చేరదీసి, శిశుసంరక్షణాలం పెట్టి చాలా మేలు చేసింది ప్రజలుకి.

ఈ సంగతులు రామునికి కాని మాలినికి దాని తెలియవు ఆపేక్షలు అంతరిస్తాయని అంత్యదశలో కూడా చెప్పలేదు. ఆ తల్లి-

* * *

లక్ష్మిని, మాలిని గోడమీద బొమ్మలు చూస్తాడు. కోటయ్య అవాళే విడుదలై. తన కూతురా! కాదు...దగ్గరగా వెళ్లి చూస్తాడు. అవును...లచ్చే-నిశ్చయంగా లచ్చే. పక్కన ఎవరూ, అర్థంకాలే...

ఆవేళే ఫిలిం రిలీజు టిక్కట్లు యివ్వటంలే. జన ఎక్కువయి ఎల్లాగో ఆల్లా ఒక ఎరిగున్న పెద్దమనిషి సహాయంతో ఫిలిం చూస్తాడు.

నిజం...లచ్చే ఆ నడకా ఆ మాటా. ఆ నవ్వూ, అంతా అదే.

అమ్మా వస్తున్నా; నేవచ్చా అంటూ కేకలేస్తాడు. పక్కనవున్న వాళ్లంతా ఏమిటూ అంటారు. అందరితో తన కథ శెపుతాడు. టిక్కట్టు కొనిచ్చిన పెద్దమనిషే మద్రాసు టిక్కట్టు కొనిస్తాడు.

డిశంబరు

ఏదో తారీకు చింపుతూ లక్ష్మి అయ్యో-?-అనుకుంటుంది. పక్కన రామం ఏం లక్ష్మి అంటాడు. మర్చిపోయానండీ ! నిన్ననే మానాన్న విడుదల చేస్తారు.

ఇంతట్లో మాలిని డ్రెస్సుచేసు షూటింగు వెళ్లబోతూ, మీ పోగ్రాం ఏమిటి దంపతుల్లారా, అంటుంది.

వదినా, మా నాన్నని నిన్న విడుదల చేస్తారు. నే మర్చిపోయా.

ఫూల్. నీకు ఏం-జ్ఞాపకంలేవూ...రామం తప్ప, అని తొందరగా వెళ్లండి. మరి-అని వాని చూసి టైము అయింది. నేనూ వద్దామంటే నాకు పూపిరిసలపని పని. తొరగా బయలు రండీ అని వెళ్లిపోతుంది.

సెంట్రల్ కి వెళ్లగానే ఆ పొద్దున్నె మెయిలు దిగి ఎటుపోవాలో తెలియక, అందర్ని చూస్తూ గేటు దగ్గరగా చూస్తాడు.

టాక్సీ ఆగింది. లక్ష్మి రామం దిగుతారు. ఎటో వెళ్లబోతారు. అమ్మా అంటూ కంఠ వినపడితె వెనక్కి తిరుగుతుంది. వచ్చానమ్మా నేనూ-అంటూ కావలించుకుంటాడు.

తండ్రీ కూతురు . కాసేపు అల్లా ఉండి తెప్పరిల్లుకుంటారు.

పదనాన్నా యింటికి వెడదాం అంటుంది.

ఆయన, ఎవరమ్మా అంటాడు.

నాన్నా క్షమించు. నీ అభిప్రాయం కోరేదాకా టైం లేకపోయింది-ఆయనే మీ అల్లుడు-అంటూ వంగి యిద్దరూ నమస్కరిస్తారు. ఆ దంపతులు.

పరవాలేదమ్మా-దీర్ఘసుమంగలీభవా అంటూ లేవదీస్తాడు.


## అమూల్యమైన పుస్తకాలు

1 కుట్టుపని, కత్తిరింపు. 2 డ్రాయింగు, పెయింటింగ్ 3 ఎలక్ట్రిక్ రేడియో గైడ్ 4 ఆరోగ్య రహస్యాలు 5 కాలేజి కన్యనిర్మయాలు. 6 ధనం, విజ్ఞాన రహస్యాలు 7 సుఖరోగాలు-నివారణ. 8 ప్రజల పలుకుబడి ఎలా సంపాదించాలి? 9 14 భాషల మాష్టర్ 10 సువాసన ద్రవ్యాల తయారీ 11 ఫోటోగ్రఫీకళ 12 ప్రణయభారతదేశం 13 వింతభారతదేశం 14 పురుషుడు స్త్రీని ఎట్లు ఆకర్షించును? 15 ప్రజల మధ్య మాట్లాడుట ఎట్లు? 16 ధనవంతులు ఆగుట ఎట్లు?

ఒక్కొక్క పుస్తకం- రు 3 లు. పోస్టేజి 0-12-0 అదనం. రు 6 లు ఆర్డరు ముందుగా పంపు వారికి పోస్టుఖర్చులు మేమే భరిస్తాం.

**PREM VIGIAN MANDIR,**
**(454) Sarai Bala ALIGARH City.**